## బీఆర్‌ఎస్‌కే అన్ని వర్గాల మద్దతు



అశోక్‌నగర్‌లో ముఠా జయసింహ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

చిక్కడపల్లి, నవంబర్11 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ముషీరాబాద్‌లో పలు డివిజన్లలో యువకులు, మహిళలు బీఆర్‌ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున్న చేరుతున్నారని బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠాజయసింహ అన్నారు. శనివారం బీఆర్‌ఎస్‌వీ ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు అంటోని డానీ ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లో అశోక్‌నగలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఠా జయసింహ సమక్షంలో విద్యార్థులు, యువకులు 70 మందికి పైగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముషీరాబాద్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపు ఖాయం అని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జీలు అజయ్ ముదిరాజ్, బొట్టు శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్తా, ఎస్టీ ప్రేమ్, శ్రీనివాస్, సుధాకర, శ్రీధర్‌రెడ్డి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి కార్తీక పవిత్రోత్సవాలు

చిక్కడపల్లి, నవంబర్ 11 : చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలంయలో కార్తీక మాసం పవిత్రోత్సవాలను 14వ తేదీ నుంచి డిసెంబర్ 12వ వరకు నిర్వహించనున్నట్లు ఆలయం ఈవో మాచర్ల దేవనాథం,ఆలయం పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మ తెలిపారు. శనివారం దేవాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఉవ్సాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు డాక్టర్ టి. రామకృష్ణ, మురికి గణేశ్, డాక్టర్ జీకే.రమణ, ప్రధాన అర్చకులు బుగ్గ లక్ష్మిపతి శర్మ తదితరులు పాల్గొన్నారు.






# సంక్షేమ పథకాలే ముఠా గోపాల్‌ను గెలిపిస్తాయి

చిక్కడపల్లి/ కవాడిగూడ, నవంబర్ 11: ముషీరాబాద్‌లో చేసిన అభివృద్ధే బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను అధిక మెజారిటీతో గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ నగర యువజన విభాగం సీనియర్ నాయకుడు రవీంద్ర కోక అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముషీరాబాద్‌లో చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించి చైతన్యం చేస్తున్నామన్నారు. ఈ మేరకు శనివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని ఇందిరానగర్, గుల్షన్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు భూతములు ఆంజనేయులు, కొమ్ము రాజేశ్, రాముగౌడ్, చంద్రకాంత్, కిరణ్ కుమార్, ఆక్వాలేక్ హుస్సేన్, పృథ్వీ, వెంకటేశ్, ఎండీ గౌస్, పాషా, ఫిరోజ్, అంజత్ పాల్గొన్నారు.



భోలక్‌పూర్ ఇందిరానగర్‌లో ముఠా గోపాల్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న రవీంద్ర కోక

ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ భారీ మెజార్టీతో విజయం సాధించే



సమావేశంలో మాట్లాడుతున్న గాంధీనగర్ డివిజన్ ఎన్నికల పరిశీలకులు అజయ్‌ముదిరాజ్

దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త ముందుకు సాగాలని గాంధీనగర్ డివిజన్ ఎన్నికల పరిశీలకులు అజయ్ ముదిరాజ్, బొట్టు శ్రీనివాస్‌లు అన్నారు. గాంధీనగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధిని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గాంధీనగర్‌లో డివిజన్‌లో బీఆర్‌ఎస్ అత్యధిక మెజార్టీ సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్,నాయకులు ముఠా నరేశ్, రాజ్‌మోహన్, శ్రీనివాస్ గుప్తా, రవిశంకర్ గుప్తా, రాజ్ కుమార్, ఆనంద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# పేదల చెంతకు ఖరీదైన వైద్యం



ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన

ముషీరాబాద్, నవంబర్ 11: వైద్య ఆరోగ్య శాఖ, జీహెచ్‌ఎంసీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీ దవాఖానలు పేదలకు వరంగా మారాయి. వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి లేకుండా ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతోపాటు మందులు పంపిణీ చేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజల వద్దకే వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ పేద ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో బస్తీ దవాఖానాల ఏర్పాటు చేసింది. బస్తీ దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలందించడంతోపాటు 50 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేసి మందులు పంపిణీ చేస్తుంది. జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 ముషీరాబాద్ నియోజకవర్గంలో 7 ప్రాంతాల్లో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసిన అధికారులు ఇటీవల విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్నారు. నిత్యం ఉదయం 9.30 గంటల నుంచి 4 గంటల వరకు బస్తీ దవాఖానల్లో వైద్య సేవలు, మందుల పంపిణీ చేస్తున్నారు. ఒక్కో బస్తీ దవాఖానలో దాదాపు 100 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. అడిక్‌మెట్ మేడిబావి బస్తీ, అంజయ్యనగర్(కోపుగుంత) కమ్యూనిటీహాల్, భోలక్‌పూర్ డివిజన్ చాకలిబస్తీ, మదర్ డైరీ షటర్స్, బాకారం, రంగానగర్, గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్, ఎస్‌ఆర్‌టీ కమ్యూనిటీ హాల్, రాంనగర్ డివిజన్ బాకారం, అంబేద్కర్‌నగర్, బాగ్‌లింగంపల్లి ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్, సూర్యానగర్, కవాడిగూడ డివిజన్ డిబిఆర్ మిల్స్, రోజ్ కాలనీ కమ్యూనిటీహాల్(పూల్‌బాగ్), భీమా మైదాన్ కమ్యూనిటీహాల్, ముషీరాబాద్ డివిజన్ ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, మోహన్‌నగర్ కమ్యూనిటీహాల్‌తోపాటు ముషీరాబాద్, భోలక్‌పూర్, కవాడిగూడ, డీడీసీ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు కొనసాగుతున్నాయి. .

**కార్పొరేట్‌కు దీటుగా బస్తీ దవాఖానలు..**

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బస్తీల్లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానలు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా పనిచేస్తున్నాయి. బస్తీల్లోని కమ్యూనిటీహాళ్లు, చిన్న పాటి భవనాల్లో ఏర్పాటు చేస్తున్నప్పటికీ ప్రైవేటు ఆసుపత్రులకు తీసిపోకుండా వైద్యసేవలు అందిస్తున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## పోలింగ్ కేంద్రాల పరిశీలన..



ఈనెల 30న జరుగనున్న ఎన్నికల సందర్భంగా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే పోలింగ్ కేంద్రాలను ఇన్‌స్పెక్టర్ సీతయ్య పరిశీలించారు. శనివారం ఆయన అంబేద్కర్ కళాశాల ప్రాంతాల్లో ఉన్న కేంద్రాలను అడ్మిన్ ఎస్సై నాగరాజు, ఎన్నికల సిబ్బంది రాజేశ్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో మొత్తం 65 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గొడవలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. **- చిక్కడపల్లి, నవంబర్11**

## ఆకట్టుకున్న భక్త చింతామణి నాటకం



మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని సినీ సంగీత విభావరి, భక్త చింతామణి నాటక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. శరత్‌చంద్ర బృందంచే రామాయణం ఆధారిత సినీ గీతాలాపన, నటీమణి రత్నశ్రీ, పుచ్చా సాంబశివారెడ్డి భక్త చింతామణి నాటక ప్రదర్శన, కవి సమ్మేళనం నిర్వహించారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా పాల్గొని సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభించి, కళాకారులను సత్కరించారు. నాళేశ్వరం శంకరం, గట్టు తిమ్మప్ప, వీపీ పార్థసారధి, బిక్కి కృష్ణ, వాసిరెడ్డి మల్లీశ్వరీ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. **- ముషీరాబాద్, నవంబర్ 11**